నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 23 | మంగళవారం, 24 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




# జగన్నాథపురంలో సీఎం సభా ప్రాంగణాన్ని..పరిశీలించిన డిప్యూటీ సీఎం



**చింతకాని: వాస్తవ తెలంగాణ** ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని పలు ప్రాంతాలను సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్, జిల్లా సీపీ సునీల్ దత్‌తో కలిసి పరిశీలించారు. మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో ఈనెల 26న జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన భట్టి విక్రమార్క.. సభా ప్రాంగణాన్ని అధికారంగా 'రైతు ఆశీర్వాద సభ'గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముకైనా రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని అన్నారు. రైతుల కష్టానికి గౌరవం తెలుపుతూ వారి ఆశీర్వాదాలతోనే రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందని తెలిపారు. అందుకే ఈ సభకు రైతు ఆశీర్వాద సభ అని పేరును ఖరారు చేసినట్టు తెలిపారు. రైతు రుణమాఫీ, పెట్టుబడి సహాయం, సాగునీటి సదుపాయాల కల్పన వంటి పలు కార్యక్రమాలు రైతుల అభివృద్ధికి నిదర్శనమని అన్నారు. ఈనెల 26న నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు వేలాదిగా రైతులు, వ్యవసాయ కూలీలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. రైతుల ఆశీస్సులతో తెలంగాణ మరింత సస్యశ్యామలంగా కావాలనే సంకల్పంతో ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని, రైతు ఆశీర్వాదమే తెలంగాణ అభివృద్ధికి నిజమైన బలం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, సుడా చైర్మెన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, అంబటి వెంకటేశ్వర్లు, కూరపాటి కిషోర్, కిలారు మనోహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏడున్నర ఎకరాల వరకే రైతు భరోసా



# నెలాఖరులో.. భరోసా!

## ₹9వేల కోట్లు సిద్ధం

సీఎం రేవంత్ చేతుల మీదుగా డబ్బులు జమ.. 3

73 లక్షల మంది రైతులకు లబ్ధి.. అర్హుల ఎంపికలో కొత్త నిబంధనలు

పంటవేసే విస్తీర్ణం ఆధారంగానే నిధులు

రైతు భరోసా పథకం నిధుల కోసం అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 30వ తేదీన మధిర నియోజకవర్గంలో జరిగే బహిరంగ సభలో రైతు భరోసా నిధులను అర్హులైన రైతుల ఖాతాల్లో సీఎం రేవంత్ రెడ్డి జమ చేయనున్నారు. అయితే, ఈ నిధులు ఒకే దఫా విడుదలవుతాయా..విడతల వారీగా విడుదల చేస్తారా? ఎన్ని ఎకరాల వరకు పథకాన్ని అమలు చేస్తారనే అంశంపై రైతుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో పథకంలో కొత్త నిబంధనలు అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు సమాచారం. కాగా, ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ రైతులకు అండగా నివాలనే ఉద్దేశంతో ప్రభుత్వం భరోసా ఇచ్చేందుకు రెడీ అయ్యింది. ఈ క్రమంలో దాదాపు ₹9వేల కోట్ల నిధులను సమీకరించినట్లు తెలుస్తోంది. గతంలో మాదిరిగా దశలవారీగాకాకుండా ఒకేసారి నిధులను విడుదల చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అలా వీలుకాని పక్షంలో తొమ్మిది రోజుల్లో అర్హులైన రైతులందరికీ నిధులు జమ చేసేలా ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. కొత్త పట్టదార్ పాసు పుస్తకాలు పొందిన వారితో కలుపుకొని సుమారు 73లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమచేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తిచేస్తున్నట్లు సమాచారం.



# మేలురకం సీడ్స్!

## రైతు వేదికల్లో విత్తన మేళాలు

6

నేటి నుంచి 30వ తేదీ వరకు నిర్వహణ.. మొత్తం 2,601 రైతు వేదికల్లో అన్నిరకాలు విత్తనాలు

సబ్సిడీ ధరలకే మేలు రకపు సీడ్స్.. అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వం పిలుపు

తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత ఎల్‌నినో (వర్షా భావ) పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా వినూత్న చర్యలు చేపట్టింది. అందులో భాగంగా నేటి నుంచి జూన్ 30 వరకు రాష్ట్రంలోని మొత్తం 2,601 రైతు వేదికల్లో ప్రత్యేక విత్తన మేళాలను నిర్వహించనుంది. "నాణ్యమైన విత్తనం అధిక దిగుబడికి పునాది" అనే లక్ష్యంతో, రైతులకు కావాల్సిన అన్ని రకాల ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకే అందించడానికి వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ మేళాల్లో పెసర, మినుము, కంది వంటి పప్పుధాన్యాలు, నువ్వులు, వేరుశెనగ వంటి నూనెగింజలు, వివిధ రకాల చిరుధాన్యాలు , కూరగాయల విత్తనాలతో పాటు రైతుల అభిరుచికి తగ్గట్టుగా బీపీటీ5204, తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్15048), జైశ్రీరామ్ వంటి ఏడు రకాల ప్రముఖ వరి సన్న రకాల విత్తనాలను కూడా అందుబాటులో ఉంచారు.

# ఐక్యత పెరగాలి పోరాటాలు ఉధృతం చేయాలి

## సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

**వాస్తవ తెలంగాణ** దేశంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందంటూ పాలకులు డాంబికాలు పలుకుతున్నా క్షేత్రస్థాయిలో పేదల బతుకులు మాత్రం మారడం లేదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులు, వ్యవసాయ కూలీలు రైతుల మధ్య ఐక్యత పెరగాలనీ, క్షేత్రస్థాయిలో పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలో ఆయన సౌహార్ద సందేశాన్ని ఇచ్చారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, వ్యవసాయ కూలీలకు కనీస వేతనం దక్కట్లేదని చెప్పారు.

# ఇందిరమ్మ రాజ్యంతో ఇంటింటా సంక్షోభం



**కాజీపేట: వాస్తవ తెలంగాణ** 'ఇందిరమ్మ రాజ్యం వచ్చింది, ఇంటింటా సంక్షోభం తెచ్చింది' అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని సత్యసాయి కన్వెన్షన్‌లో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ సర్ ప్రక్రియ, డిజిటల్ మెంబర్‌షిప్, సోషల్ మీడియాపై శిక్షణా తరగతులు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటల కొనుగోళ్లపై రేవంత్ రెడ్డి రైతులకు మరణ శాసనం రాసిందని, ఒకప్పుడు కేంద్రం చెప్తే వినడానికి మోడీకి బ్రోకరా అన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు అదే పని చేస్తున్నాడని ఆరోపించారు. అందుకే మోడీ చెప్పినంతనే పంట కొంటాం అంటున్నడు అని.. ఇలా ఐతే వచ్చే సీజన్ నుంచి రైతన్నల పంటలు కొనే నాథుడే ఉండడని అన్నారు. గడిచిన రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రానికి ఒక్క మంచి పని చేయలేదని అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి జరిగిందని తెలిపారు. వచ్చే ఐదేండ్లు కార్యకర్తల అభి వృద్ధి లక్ష్యంగా పనిచేసే బాధ్యత తానే తీసుకుంటానని తెలిపారు. అరూరి రమేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, టి. రాజయ్య, పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సతీష్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, సుధీర్ బాబు, ఏనుగుల రాకేష్‌రెడ్డి, లలిత యాదవ్, వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

https://epaper.vasthavatelangana.com
బుధవారం,24 జూన్, 2026

# ప్రచారంలో కాదు.. కష్టాల్లో అండగా నిలుస్తాం

- కాంగ్రెస్‌కు షాక్.. 50 మంది యువకుల బీఆర్ఎస్‌లో చేరిక
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి




**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**యువతను ఎన్నికల ప్రచారానికి మాత్రమే పరిమితం చేయకుండా, వారికి కష్టసుఖాల్లో అండగా నిలబడటవే నిజమైన నాయకత్వ లక్షణమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది యువకులు ఆ పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో సోమవారం నాడు సాయంత్రం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి యువకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. నాయకుడి కోసం, పార్టీ కోసం పగలు రాత్రి కష్టపడే యువతను ఎన్నికల సమయంలో, ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే గుర్తు చేసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. పార్టీ కోసం నిలబడిన వారికి అవసరం వచ్చినప్పుడు అండగా నిలవడం, వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం కూడా నాయకుల బాధ్యతేనని చెప్పారు. యువతను ఉపయోగించుకుని వదిలేయడం కాకుండా వారికి భరోసాగా నిలిచే నాయకత్వాన్ని చూసే నేడు పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. కార్యకర్తల గౌరవం, యువత సంక్షేమానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. కుమార్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ యువతకు అవకాశాలు కల్పిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేసే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. యువత పార్టీలో చేరడం భవిష్యత్ రాజకీయ పరిణామాలకు నాంది పలుకుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో నవీన్, జహంగీర్, విష్ణు, అఖిల్, తేజ, సందీప్ రెడ్డి, మహేందర్, సిద్ధు, మనోహర్, మల్లేష్, సందీప్,బన్నీతో పాటు పలువురు యువకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సురభి కుమార్ గౌడ్, సంజీవరెడ్డి, కిషన్, పార్టీ నాయకులు, హుస్సేన్, తుపాకుల రాజు, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సత్యనారాయణ, శేఖర్ రెడ్డి,మహేష్, మురళి, గౌస్ రవి, భాస్కర్, సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువతే కీలక శక్తి..

**వ్యసనాలకు కాదు.. లక్ష్య సాధనకు అడుగులు వేయాలి..**
**డ్రగ్స్‌కు దూరంగా.. క్రీడలకు చేరువగా ఉండాలి.**
**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**




**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్:-** యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ క్రీడలు, విద్య, ఉన్నత లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మెదక్ టౌన్‌లో నిర్వహించిన వన్-డే క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలో యువ జనాభా అధికంగా ఉందని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. యువత తమ ప్రతిభ, శక్తి సామర్థ్యాలను సానుకూల దిశలో వినియోగిస్తే దేశాభివృద్ధికి బలమైన శక్తిగా నిలుస్తారని పేర్కొన్నారు.ప్రస్తుత కాలంలో మాదకద్రవ్యాల వినియోగం యువత జీవితాలతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. క్షణిక ఆనందం కోసం డ్రగ్స్ వైపు అడుగులు వేయడం జీవితాన్ని చీకటిలోకి నెట్టేస్తుందని, ఒకసారి వాటికి బానిసైతే ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు, కుటుంబ బంధాలు, వ్యక్తిత్వం అన్నీ దెబ్బతింటాయని హెచ్చరించారు. “డ్రగ్స్‌కు ‘నో’ చెప్పండి.. క్రీడలకు ‘ఎస్’ చెప్పండి” అనే సందేశాన్ని ప్రతి యువకుడు ఆచరణలో పెట్టాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు.గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని యువతకు సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు యువతకు మార్గదర్శకులుగా ఉండాలని, సమాజంలోని ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వాములు కావాలని కోరారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని విజ్ఞప్తి చేశారు.మెదక్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కోసం అవగాహన కార్యక్రమాలు, క్రీడా పోటీలు, విద్యాసంస్థల్లో చైతన్య సదస్సులు నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రగ్స్ రహిత మెదక్ జిల్లా నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా ఎస్పీ యువతతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ టౌన్ సీఐ మహేష్, పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసిన అయోధ్య నగర్ కాలనీ నూతన అధ్యక్షులు జోయెల్...




**వాస్తవ తెలంగాణ న్యూస్** మంగళవారం 132 - అయోధ్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికల్లో గెలిచిన జోయెల్ (బాబీ) కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాలనీ అభివృద్ధిలో యువతరం ముందున్నప్పుడే కాలనీ అభివృద్ధి సాధ్యమని అన్నారు. నిరుపేదలు అధికంగా జీవించే అయోధ్య నగర్ కాలనీలో కాలనీ అభివృద్ధిలో నూతన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అయోధ్య నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక్రిసాట్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**
**కాలనీ వాసులతో సమావేశం.. క్షేత్రస్థాయిలో పర్యటన..**



**అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:** బీరంగూడ డివిజన్ పరిధిలోని ఇక్రిసాట్ ఫేజ్ 1 కాలనీ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయించి నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో సమావేశమై.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా అంతర్గత




సిసి రోడ్లు, నూతన డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. కాలనీ పరిధిలో నూతనంగా అంతర్గత రహదారులు, డ్రైనేజీ పైప్లైన్, మంచినీటి పైపుల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చే నెల రోజుల్లోగా నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ అంశాన్ని సైతం పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఈఈ సురేష్, జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డి, డిఇ వెంకట రమణ, డిజిఎం శివ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# హామీ ఇచ్చారు..అమలు చేశారు..

**SVSB అపార్ట్మెంట్ లో సొంత నిధులతో బోరు ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్..**



**రామచంద్రాపురం,వాస్తవ తెలంగాణ న్యూస్:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని న్యూదీ అవతార్ గేటెడ్ అపార్ట్మెంట్ లో ఇటీవల పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. తాగునీటి అవసరాల కోసం బోరు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా రెండు రోజుల్లోనే బోరు వేయించి.. మంగళవారం సాయంత్రం అపార్ట్మెంట్ వాసుల సమక్షంలో బోరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీలు ఇవ్వడమే కాదు ఆచరణలో చూపించడమే తమ విధానమని తెలిపారు. ప్రభుత్వ నిధులతోపాటు సొంత నిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అడిగిన వెంటనే సొంత నిధులతో బోర్ వేయించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు అపార్ట్మెంట్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, సొసైటీ అధ్యక్షులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# నరేంద్ర మోడీతోనే దేశం ప్రగతి పథంలో...

**బీజేపీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి రామన్ సింగ్..**



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్.** మోడీ 12 సంవత్సరాల పాలనా ఉత్సవాలలో భాగంగా ?బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రామన్ సింగ్, విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ, ప్రగతి పథంలో ముందడుగు వేస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి రామన్ సింగ్, మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి కొనియాడారు. ?నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ నేతలు, కార్యకర్తలు చెట్లను నాటారు.?అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రామన్ సింగ్, విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పేద,వెనుకబడిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ఓబీసీల అభివృద్ధికి, దేశ భద్రతకు, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రధాని తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని కొనియాడారు. దేశ ప్రతిష్టను ప్రపంచ దేశాల ముందు అగ్రగామిగా నిలిపిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని స్పష్టం చేశారు. మోడీ 12 ఏళ్ల పాలన భారతదేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని దేశంలోని ప్రతి పౌరుడికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయి.ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ, ఓబీసీ మోర్చా కన్వీనర్ కోణం విఠల్, రజినీకాంత్, మండల అధ్యక్షులు దశరథ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, శంకరంపేట్ అధ్యక్షులు శ్రావణ్ సుధాకర్, ప్రశాంత్, పట్నం మాణిక్, అశోక్, వెంకటేష్, సాయందర్, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.




# నెలాఖరులో.. భరోసా!

## ₹9వేల కోట్లు సిద్ధం

### సీఎం రేవంత్ చేతుల మీదుగా డబ్బులు జమ

| | | | |
|---|---|---|---|
| 73 లక్షల మంది రైతులకు లబ్ధి | అర్హుల ఎంపికలో కొత్త నిబంధనలు | పంటవేసే విస్తీర్ణం ఆధారంగానే నిధులు | ఏడున్నర ఎకరాల వరకే రైతు భరోసా |

రైతు భరోసా పథకం నిధుల కోసం అన్నదాతలు ఎదురు చూ స్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 30వ తేదీన మధిర నియోజకవర్గంలో జరిగే బహిరంగ సభలో రైతు భరోసా పథకం నిధులను అర్హులైన రైతుల ఖాతాల్లో సీఎం రేవంత్ రెడ్డి జమ చేయనున్నారు. అయితే, రైతు భరోసా నిధులు ఒకే దఫా విడుద లవుతాయా.. విడతల వారీగా విడుదల చేస్తారా? ఎన్ని ఎకరాల వరకు పథకాన్ని అమలు చేస్తారనే అంశంపై రైతుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో రైతు భరోసా పథకంలో కొత్త నిబంధనలు అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు సమాచారం.

వాస్తవ తెలంగాణ

### రూ.9 వేల కోట్లు రెడీ

రైతు భరోసా నిధుల పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు అండగా నివాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో దాదాపు రూ.9వేల కోట్ల నిధులను సమీకరించినట్లు తెలుస్తోంది. గతంలో మాదిరిగా ఈసారి దశలవారీగా కాకుండా ఒకేసారి నిధులను విడుదల చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అలా వీలుకాని పక్షంలో విడతల వారీగా తొమ్మిది రోజుల్లో అర్హులైన రైతులందరికీ పథకం నిధులు జమ చేసేలా ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. కొత్త పట్టదార్ పాసు పుస్తకాలు పొందిన వారితో కలుపుకొని సుమారు 73లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు సమాచారం.




### కౌలు రైతుల కోసం చట్టం

అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఎకరానికి రూ.15 వేల పెట్టుబడి సాయం అందించే అంశంపైనా ప్రభుత్వ స్థాయిలో చర్చ జరిగినట్లు సమాచారం. కౌలు రైతులకు కూడా భరోసా కల్పించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలనే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నట్లు సమాచరం.. ఇలా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని.. ఖరీఫ్, యాసంగి సీజన్ల వారీగా కాకుండా.. ఒకే దఫాలో ఏడున్నర ఎకరాల మేరకు సాగుభూమి కలిగి.. పంటలు సాగు చేస్తున్న రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు విడుదల చేసేలా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇలా చేయడం ద్వారా ప్రస్తుతం రైతుల నుంచి ఎదురవుతున్న విమర్శలకు చెక్ పెట్టడంతోపాటు.. రానున్నకాలంలో రైతుల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని మరింత పెంచేలా రేవంత్ సర్కార్ అడుగులు వేస్తున్నది.

### పంట వేసే విస్తీర్ణ కొలతతోనే రైతు భరోసా

గత యాసంగి సీజన్లో కేవలం రెండు ఎకరాల వరకు మాత్రమే పెట్టుబడి సాయం అందించడంతో రైతుల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైనట్లు సమాచారం. పథకంలో కొన్ని మార్పులు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పెద్ద రైతుల కంటే చిన్న, సన్న కారు రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏడున్నర ఎకరాలలోపు భూమి కలిగిన రైతులకు మాత్రమే సాయం అందించే ప్రతిపాదనపై చర్చ జరిగింది. ఇకపై కేవలం పట్టాదారు పాస్‌బుక్ ఉండటమే కాకుండా, వాస్తవంగా పంట సాగు చేస్తున్న రైతులకే రైతు భరోసా అందించాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. ఈ క్రమంలో పథకం అమలులో శాటిలైట్ సర్వే కీలక పాత్ర పోషించనుంది. రాష్ట్రవ్యాప్తంగా పంటల సాగు వివరాలను శాటిలైట్ చిత్రాల ద్వారా సేకరించిన ప్రభుత్వం, గ్రామాల వారీగా పంట విస్తీర్ణాన్ని గుర్తించింది. పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించిన సర్వేలో కూడా మంచి ఫలితాలు రావడంతో భవిష్యత్తులో ఇదే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.



# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలి: రవి రాజ్ రాథోడ్

**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులపై భారీ ఆర్థిక భారం మోపుతున్నాయి. కొత్త విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని అనేక ప్రైవేట్ పాఠశాలలు ట్యూషన్ ఫీజులు, రవాణా ఛార్జీలు 60 శాతం నుంచి 100 శాతం వరకు పెంచడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.గత ఏడాది ?35,000 ఉన్న ఫీజును ఈ ఏడాది ?55,000కు పెంచడం, ?15,000 ఉన్న రవాణా ఛార్జీని ?25,000కు పెంచడం వంటి ఉదాహరణలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఒక కుటుంబానికి వార్షిక విద్యా ఖర్చు 50,000 నుంచి ?80,000కు చేరుకోవడం బాధాకరం. ముఖ్యంగా ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు చదువుతున్న మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.విద్య అనేది ప్రతి చిన్నారి హక్కు. అయితే కొంతమంది ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయి రవి రాజ్ రాథోడ్ అన్నారు. ఫీజులు పెంచడంపై ముందస్తు సమాచారం ఇవ్వకుండా, పారదర్శకత లేకుండా వ్యవహరించడం తీవ్రంగా ఖండించదగిన విషయం. తల్లిదండ్రులు ప్రశ్నిస్తే "ఏం చేయాలనుకుంటే అది చేసుకోండి" అనే




ధోరణితో వ్యవహరించడం మరింత ఆందోళన కలిగిస్తోంది.జనసేన నాయకుడు ఎన్.బి.ఎం మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు న్యాయవాది రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ విద్య హక్కు చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించే విద్యాసంస్థలపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలి. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించే సమర్థవంతమైన వ్యవస్థ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. ఫీజుల నియంత్రణకు సంబంధించిన బిల్లును ప్రభుత్వం తక్షణమే అమలు చేసి, ప్రతి పాఠశాల ఫీజు నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలి.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జనసేన పార్టీ తెలంగాణ తరపున నేను డిమాండ్ చేస్తున్నాను. అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. తల్లిదండ్రుల ఆవేదనను గుర్తించి వారికి న్యాయం చేయాలి. విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల ఆర్థిక భద్రత దృష్ట్యా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని జనసేన పార్టీ తెలంగాణ తరఫున కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మురళి నాయక్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో ఆక్రమణాలు ఉపేక్షించేది లేదు కుత్బుల్లాపూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కలీం

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లోని సర్వే నెంబర్ 342/1 లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత....**









**గాజులరామారం వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** మేడ్చల్– మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 342/1 లోని ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ కలీం ఆధ్వర్యంలో భారీగా కూల్చివేతలు చేపట్టారు. గత కొంతకాలంగా ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కలీం సంబంధిత అంశంపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. అనంతరం ఎమ్మార్వో బైరెడ్డి రాజేష్ ఆదేశాల మేరకు ఉదయం 7 గంటల సమయంలో రెవెన్యూ సిబ్బంది, పోలీసుల సహకారంతో కూల్చివేతల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ కలీం మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములలో ఎలాంటి నిర్మాణాలైనా ఉపేక్షించబోమని కబ్జాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే తక్కువ ధరలకు ఇళ్ల స్థలాలు లభిస్తున్నాయని ప్రచారాలను నమ్మి ఎక్కడపడితే అక్కడ భూములు కొనుగోలు చేసి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. భూములను కొనుగోలు చేసే ముందు సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించి యజమాన్య హక్కులను నిర్ధారించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల తల్లి తండ్రుల రక్తం తాగుతున్నప్రైవేట్ స్కూళ్లలో ఫీజు పుస్తకాల దోపిడిని ఆపాలని



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా లో డీఈవో కార్యాలయం లో సూపర్డెంట్ గారికి వినతి పత్రం ఇవ్వటం జరిగిందిబీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిబాషా సంగారెడ్డి జిల్లాలో ప్రవేట్ స్కూల్లు ఇష్టరాజ్యాంగ ఫీజు పుస్తకాల దోపిడిపై కఠిన చర్యలు తీసుకొవాలని సంగారెడ్డి జిల్లా డీఈవో గారికి వినతిపత్రం ఇచ్చి సాయిబాషా మాట్లాడుతూఫీజు పుస్తకాల దోపిడి చేస్తున్న ప్రైవేట్ స్కూల్ లపై కఠినచర్యలు తీసుకోవాలని అలాగే శానిటైజేషన్, బిల్డింగ్ సేఫ్టీ టెట్ అర్హత,ఫైర్ సేఫ్టీ బస్సుల ఫిట్నెస్ అధిక ఫీజులు టీసీ విషయంలో వేధింపులు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లను గుర్తించి స్కూలు సీజ్ చేసి యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి 1 ప్రైవేట్ స్కూళ్లలో పుస్తకాలు అమ్మడం పూర్తిగా నిషేధించాలి. ఎక్కడైనా పుస్తకాలు అమ్ముతున్నట్లు తెలిస్తే, ఆ స్కూళ్లను తక్షణమే సీజ్ చేయాలి2 అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల రక్తం తాగుతున్న ప్రైవేట్ స్కూళ్లను గుర్తించి వాటిని సీజ్ చేయాలి.3,సరైన గుర్తింపు అనుమతులు లేని ప్రైవేట్ స్కూళ్లను మూసివేయాలిశానిటైజర్ మరియు బిల్డింగ్ సేఫ్టీ సర్టిఫికెట్లు లేని స్కూళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి4 టెట్ అర్హత లేన. ఉపాధ్యాయులను తొలగించాలి ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించని స్కూళ్లపై యాక్షన్ తీసుకోవాలి. 5 ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి. యజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి ప్రైవేట్ స్కూల్ నుండి గవర్నమెంట్ స్కూల్ కి వస్తున్న విద్యార్థులను టీసీ విషయంలో వేధిస్తున్న స్కూళ్లను గుర్తించియజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలిబుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడ్లెన్స్ ఉన్న అవి పెడచెవిన పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు 2005 ఫీజు నియంత్రం చట్ట అమలులో ఉన్న అవన్నీ పట్టించుకోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రిని నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారుఈ సమావేశంలో పాల్గొన్నవారుబీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిబాషా బీసీ విద్యార్థి సంఘం సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ పటేల్,సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొడకంచి అభినవ్ మహేష్ యాదవ్ శ్రీహన్ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం అభినందనీయం..



**నారాయణ్ ఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్.** నారాయణఖేడ్ కు చెందినప్రముఖ వ్యాపారవేత్త ప్రభు సేట్ తన పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాల–సంజీవన్ రావుపేటకు చెందిన 160 మంది విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జ్యోతి గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు నోటుపుస్తకాలు,విద్యా సామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొనడం జరిగింది.చాలా మంది జన్మదిన వేడుకలు తమ కుటుంబ సభ్యులతో జరుపుకుంటారు.తాను మంచి హృదయంతో కల్మషం లేని చిన్నారుల మధ్య జరుపుకోవడం అభినందనీయమన్నారు.అదే విధముగా తాను ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వేడుకొంటున్నాను.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం లో ఇందిరమ్మ చీరల పంపిణీ - మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ భరోసా



**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలో ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీర అందిస్తామని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. కుషాయిగూడ లక్ష్మీ కన్వెన్షన్‌లో మంగళవారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా, ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి ,జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ,అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ లిఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి లిపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... "సోనియా గాంధీ స్ఫూర్తితో ఇందిరమ్మ పేరుతో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నాం" "ఉప్పల్ నియోజకవర్గంలో ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీర అందిస్తాం" "కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు సముచిత గౌరవం, స్థానం ఉంటుంది" అని అన్నారు.పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... "మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం" "మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేసి చూపించాం" "త్వరలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తాం" "మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, రూ.500 గ్యాస్ సిలిండర్ తో ప్రతి ఇల్లు ఆనందంగా ఉండాలి" అని అన్నారు.వందలాది మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. మహిళలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ గారు,మాజీ కార్పొరేటర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రాంపల్లి- కరీంగుడ వంద ఫీట్ల రోడ్డు ప్రణాళిక పై నాయకులు, స్థానికులతో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీదేవి



**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లి––కరీంగూడ ప్రాంతాల నుంచి ఓ ఆర్ ఆర్ వీదుగా ప్రతిపాదిత 100 ఫీట్ల రోడ్డు ప్రణాళికపై మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీదేవి గ్రామస్థులు, స్థానిక నాయకులతో సమావేశమై చర్చించారు. రోడ్డు అలైన్‌మెంట్, ప్రజలకు కలిగే ప్రయోజనాలు, స్థానికులకు ఎదురయ్యే సమస్యలపై వివరంగా మాట్లాడారు. గ్రామస్థులు తమ అభిప్రాయాలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వాటిని పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రణాళికను అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని శ్రీదేవి తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# నాగారం లో బీజేపీ అధ్యక్షులు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదానా దినోత్సవం..






**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘాట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం సందర్భంగా ఘనంగా మంగళవారం నాగారం రాంపల్లి చౌరస్తా లో నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదానం దేశ సమైక్యతకు, జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిందని తెలిపారు. "ఒకే దేశంలో ఒకే జెండా, ఒకే రాజ్యాంగం" అనే సిద్ధాంతం కోసం ఆయన నిరంతరం పోరాటం చేశారని పేర్కొన్నారు. ఆయన త్యాగాల ఫలితంగానే నేడు కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగంగా కొనసాగుతోందని అన్నారు. భారతీయ జనసంఘ్ నుంచి భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదగడం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు నిదర్శనమని తెలిపారు. యువత, పార్టీ కార్యకర్తలు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లి తెలంగాణలో బీజేపీకి రాజ్యాధికారం సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అగ్రరాజ్యంగా ఎదుగుతోందని, ప్రపంచ వేదికపై దేశ ప్రతిష్ఠ మరింత పెరుగుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం శ్యాంసుందర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బుధవరం లక్ష్మి, మాజీ మండల అధ్యక్షులు బైరెడ్డి మల్లారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ తరిగొప్పుల బలరాం, సీనియర్ నాయకులు బొమ్మిడి బుచ్చిరెడ్డి, సూర్వి యాదగిరి గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, ఏనుగు మహేందర్, ఉపాధ్యక్షులు వల్లాల శ్రీనివాస్ గౌడ్, ఎలసాని నాగరాజు యాదవ్, రామారం గిరి గౌడ్, కార్యదర్శులు సురేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, బుధవరం వేణుగోపాల్, సూర్యశేఖర్ రెడ్డి, జమ్మల మధు, మాధవరావు, నరసింహా గౌడ్, భువనేశ్వరి, రవీందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, వినయ్ రెడ్డి, రమాదేవి, జూపల్లి నరేష్, షాజీ, సతీష్, మహేష్, వెంకటాచారి, అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల్లో సేవామూర్తులకు నంది అవార్డులు..




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్డు సమీపంలోని ఇంద్రపార్క్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో సమాజ సేవ, దివ్యాంగుల సంక్షేమం, ప్రజా చైతన్యం కోసం విశేష కృషి చేస్తున్న సేవామూర్తులను నంది అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణకు మాజీ హర్యానా గవర్నర్, బీజేపీ సీనియర్ నాయకుడు బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా నంది అవార్డు అందజేశారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ అవార్డును ప్రదానం చేశారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టులు బలగం టీవీ సీఈవో చింతల విజయ్ కుమార్ మరియు ఎన్‌టీవీ రిపోర్టర్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు దామరపల్లి నరసింహారెడ్డిల తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్ చిలుకూరి అఖిలేషకు కూడా నంది అవార్డులు అందజేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో వారి పాత్రను వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్ రావు హాజరై అవార్డు గ్రహీతలను అభినందించారు. సమాజంలో నిస్వార్థ సేవలు అందిస్తున్న వ్యక్తులను గుర్తించి సత్కరించడం ఎంతో ప్రేరణాత్మకమని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు, దివ్యాంగుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# డిఎ పి బస్తాల అక్రమాలపై విచారణ...

- రైతులకి ఇచ్చింది వాస్తవమే
- సమగ్ర విచారణకు కాంగ్రెస్
- నాయకుల డిమాండ్





**పుల్కల్//వాస్తవ తెలంగాణ న్యూస్ జూన్ 23** మండల కేంద్రమైన పుల్కల్లోని సహకార సంఘం సొసైటీలో 50 బస్తాలను సొసైటీ చైర్మన్ అనంతరావు కులకర్ణి మాత్రమే తీసుకెళ్లాడు అన్న ఆరోపణలపై వ్యవసాయ శాఖ ఏడి, ఏవో చైతన్య రెడ్డి విచారణ జరిపారు. ఈ సమయంలో పుల్కల్ సహకార సంఘానికి వచ్చిన డిఏపి సంచుల వివరాలు... ఎంతమందికి ఇచ్చారు అనే దానిపై విచ్చరణ చేయగా 36 మంది రైతులకు డిఎ పి సంచులను ఇచ్చినట్లుగా రికార్డులో ఉందని ఏడి రమాదేవి తెలిపారు. ఆధార్ కార్డులో నెంబర్లు నమోదు కాకుండా బిల్లులు ఇవ్వడంపై సొసైటీ సీఈవో నాగయ్య పై చర్యల నిమిత్తం ఉన్నత అధికారులకు నివేదిక ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు మాత్రం సమాచారం ఇవ్వకుండా ఎలా విచారణ చేస్తారని అధికారులను నిలదీశారు. ఇందులో చైర్మన్ పాత్ర ఏమాత్రం లేదని., తాము ఏదైనా చేయాలనుకుంటే శాఖ పరంగా సీఈవో పై మాత్రమే చీరలు తీసుకునే అవకాశం తమకు లేకపోయినా సంబంధిత అధికారులకు సిఫారసు ( నివేదిక) ఇచ్చే అవకాశం ఉందన్నారు. ఇందులో సొసైటీ చైర్మన్ ప్రమేయం ఏమాత్రం లేదని... సిబ్బంది నిర్లక్ష్యం అనేది స్పష్టంగా కనిపించిందంటూ ఏడి తో పాటు ఏవో చైతన్య వివరించారు. దాన్ని గుర్తించి ప్రస్తుతానికి పుల్కల్ సొసైటీ నుంచి ఎలాంటి ఎరువులు విక్రయించడానికి అనుమతి లేకుండా బ్లాక్ లిస్టో పెట్టేందుకు జిల్లా కలెక్టర్కు నివేదిక పెట్టడం జరిగిందన్నారు. ఇకమీదట రైతులకు కావాల్సిన డిఏపి ఎరువులు ప్రైవేట్ షాపులలోని కొనుగోలు చేసుకునేందుకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని ఏవో తెలిపారు. ఇదిలా ఉంటే యూత్ కాంగ్రెస్ నాయకులు బోయనీ శ్రీనివాస్ మాట్లాడుతూ 50 బస్తాల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని వ్యవసాయ శాఖ ఏడి తో వాగ్వివాదానికి దిగారు. ఏది ఏమైనా రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని...

చైర్మన్ అయినంత మాత్రాన ఒకే వ్యక్తి 50 బస్తాల డిఏపిని ఎలా తీసుకెళ్తాడు అంటూ ప్రశ్నించారు. దీనిపై సమగ్ర విచ్చేసిన జరిపి కలెక్టర్కు నివేదిక ఇస్తామని.... తమకు సిబ్బందిపై చర్యలు తీసుకుని అధికారం లేదంటూ సమాధానం ఇచ్చారు.

# ప్రభుత్వ భూములను కబ్జాచేస్తే చర్యలు తప్పవు..శంకరంపేట ఎమ్మార్వో నారాయణ




**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్:** పెద్దశంకరంపేట పరిధిలో ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తప్పవని ఎమ్మార్వో నారాయణ తెలిపారు. మండల కేంద్రంలోని తిరుమలపూర్ ఎర్రకుంట చెరువు శిఖం భూమిలో 258 సర్వే నంబర్ లోని 2:27 గుంటల భూమి,254 సర్వే నంబర్ లో గల ప్రభుత్వ అతిథి గృహం 1:20 గుంటల స్థలంలోకి ఇతరులు చొరబడటం గురించి మంగళవారం వివరణ అడుగగా.. తాను 15 రోజుల క్రితమే ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టానని,శిఖం భూమి కబ్జా జరిగినట్లు,నిర్మాణాలు చేపట్టినట్లు తన దృష్టికి వచ్చిందని,అసైన్డ్,శిఖం భూములు ప్రభుత్వ ఆస్తులని వాటిని అమ్మడం కొనడం చట్టరీత్యా నేరమన్నారు.ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టినవారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్రస్తుతం ఆ సర్వే నంబర్ లోని నిర్మాణాలపై కోర్టులో కేసు కొనసాగుతుందన్నారు. కాబట్టి జిల్లా అధికారుల ఆదేశాలను అనుసరించాల్సి ఉంటుందన్నారు.అతిథి గృహం ప్రహరీ గోడ కూలగొట్టి ఇతరులు నిర్మాణాలు చేపట్టిన విషయం ఇరిగేషన్ శాఖ అధికారులు తన దృష్టికి తీసుకువస్తే స్థలాన్ని ఆక్రమించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము చెప్పారు.ప్రభుత్వ ఆస్తులు కేవలం ప్రభుత్వ, ప్రజల మౌలిక సదుపాయాల మెరుగు కోసం,అభివృద్ధి పనులకు మాత్రమే ఉపయోగిస్తామన్నారు.భూములను కబ్జాచేసిన వారు ఎంతటివారైన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు.

# కీసర బీజేపీ అధ్యక్షులు బాలరాజు యాదవ్ అద్వర్యం లో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమం..,---ముఖ్య అతిథిగా సింగిరెడ్డి వెంకట్ రెడ్డి..



**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా కీసర డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కి నివాళులర్పించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథి మరియు జిల్లా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ పార్టీని స్థాపించి ఈరోజు దేశం మొత్తం భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం లో ఆయన చేసిన కృషి ఎనలేనిదని తెలియజేసినారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి రాగుల అశోక్ ముదిరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండెబోయిన ఐలయ్య యాదవ్, కొలుకూరి నగేష్ ముదిరాజ్, దొబ్బల శ్రీశైలం, జిల్లా కిసాన్ మోర్చా జి .ఎస్ కొలిచేలిమి కృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శిలు నల్ల వెంకటరెడ్డి, అబ్రబోయిన నాగరాజ్, ఉట్కూరి పవన్ గౌడ్, సీనియర్ నాయకులుఅబ్రబోయిన జంగాలు, అన్నోజిగూడ మల్లారెడ్డి, గోసుల శ్రీనివాస్, తర్రె సత్యనారాయణ, కోల మల్లేష్ యాదవ్, సి హెచ్.సత్యనారాయణ, చంద్ర మౌళి చారి, సాయి గౌడ్,మహేష్ ముదిరాజ్.నాగరాజు,కె శ్రీనివాస్ ,కుమార్ ,జి. మధు,బాలకృష్ణ,పీ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ బీజేపీ అధ్యక్షులు నరేష్ పటేల్ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి...




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ దమ్మాయిగూడ బీజేపీ అధ్యక్షులు నరేష్ పటేల్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మంగళవారం దమ్మాయిగూడ డివిజన్ 4 లో బలిదాన్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వారి ఆశయాలను గుర్తు చేసుకుంటూ వారిని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తోట నరేష్ పటేల్, జిల్లా బాధ్యులు గాలి సంపత్ యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు రవీందర్, గౌడ్ ,ఉపాధ్యక్షులు ధర్మేందర్ ,ప్రధాన కార్యదర్శి తడక కృష్ణ, చక్రపాణి, ఆనంద్, అరవింద్, బాలయ్య ,ఎల్లయ్య తదితరులు పాల్గొని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# రైతు వేదికల్లో విత్తన మేళాలు

## నేటి నుంచి 30వ తేదీ వరకు నిర్వహణ

- మొత్తం 2,601 రైతు వేదికల్లో అన్ని రకాలు విత్తనాలు
- సబ్సిడీ ధరలకే మేలు రకపు సీడ్స్
- రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వం పిలుపు



వాస్తవ తెలంగాణ తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత ఎల్‌నినో (వర్షాభావ) పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా వినూత్న చర్యలు చేపట్టింది. అందులో భాగంగా నేటి నుంచి జూన్ 30 వరకు రాష్ట్రంలోని మొత్తం 2,601 రైతు వేదికల్లో ప్రత్యేక విత్తన మేళాలను నిర్వహించనుంది. "నాణ్యమైన విత్తనం అధిక దిగుబడికి పునాది" అనే లక్ష్యంతో, రైతులకు కావాల్సిన అన్ని రకాల ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకే అందించడానికి వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ మేళాల్లో పెసర, మినుము, కంది వంటి పప్పుధాన్యాలు, నువ్వులు, వేరుశెనగ వంటి నూనెగింజలు, వివిధ రకాల చిరుధాన్యాలు , కూరగాయల విత్తనాలతో పాటు రైతుల అభిరుచికి తగ్గట్టుగా బీపీటీ5204, తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్15048), జైశ్రీరామ్ వంటి ఏడు రకాల ప్రముఖ వరి సన్న రకాల విత్తనాలను కూడా అందుబాటులో ఉంచారు.

ఈ విత్తనాలతో పాటు సమగ్ర పోషక యాజమాన్యానికి ఉపయోగపడే నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువులను కూడా రైతులు ఇక్కడ కొనుగోలు చేయవచ్చు. మేళాల నిర్వహణ సమయంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు అందుబాటులో ఉండి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, విత్తన శుద్ధి, ఎరువుల వినియోగం, చీడపీడల నివారణ వంటి కీలక అంశాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించనున్నారు. ప్రస్తుత వాతావరణ సవాళ్లను ఎదుర్కొంటూ శాస్త్రీయ సాగు పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించేందుకు, రాష్ట్రంలోని రైతు లోకమంతా ఈ విత్తన మేళాలను పెద్దఎత్తున సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సంచాలకులు డాక్టర్ బి. గోపి కోరారు.

# 50 మంది యువకులు టీఆర్ఎస్ పార్టీలో చేరిక కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,హాజరైన మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** యువతను ఎన్నికల ప్రచారానికి మాత్రమే పరిమితం చేయకుండా, వారికి కష్టసుఖాల్లో అండగా నిలబడటమే నిజమైన నాయకత్వ లక్షణమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది యువకులు ఆ పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి యువకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిజిఆర్ మాట్లాడుతూ.. నాయకుడి కోసం, పార్టీ కోసం పగలు రాత్రి కష్టపడే యువతను ఎన్నికల సమయంలో, ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే గుర్తు చేసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. పార్టీ కోసం నిలబడిన వారికి అవసరం వచ్చినప్పుడు అండగా నిలవడం, వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం కూడా నాయకుల బాధ్యతేనని చెప్పారు. యువతను ఉపయోగించుకుని వదిలేయడం కాకుండా వారికి భరోసాగా నిలిచే నాయకత్వాన్ని చూసే నేడు పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. కార్యకర్తల గౌరవం, యువత సంక్షేమానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ యువతకు అవకాశాలు కల్పిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేసే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. యువత పార్టీలో చేరడం భవిష్యత్ రాజకీయ పరిణామాలకు నాంది పలుకుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో నవీన్, జహంగీర్, విష్ణు, అఖిల్, తేజ, సందీప్ రెడ్డి, మహేందర్, సిద్ధు, మనోహర్, మల్లేష్, సందీప్,బన్నీతో పాటు పలువురు యువకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సురభి కుమార్ గౌడ్, సంజీవరెడ్డి, కిషన్, పార్టీ నాయకులు, హుస్సేన్, తుపాకుల రాజు, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సత్యనారాయణ, శేఖర్ రెడ్డి,మహేష్, మురళి, గౌస్ రవి, భాస్కర్, సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్ సూచలను పాటిద్దాం, పార్టీ బలోపేతంకు కృషి చేద్దాం

### శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగరవేద్దాం ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి కేటీఆర్ కు ఫోటో ఫ్రేమ్ అందజేసిన రవీందర్ యాదవ్





**శేరిలింగంపల్లి లింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచలను ప్రతి ఒక్కరం పాటిద్దామని, క్షేత్రస్థాయిలోకి ఎస్ఐఆర్ పై అవగాహనను తీసుకువెళ్దామని ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు. పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు. పార్టీ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక నేతలు ఎస్ఐఆర్ పై పని చేయాలని, వర్కింగ్ ప్రెసిడెంట్ సూచించినట్లుగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతంపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని కోరారు. మంగళవారం మియాపూర్ లో జరిగిన ఎస్ఐఆర్ మరియు కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కు చిర్రా రవీందర్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా శాలువాతో సన్మానించిన ఆయన.. ఫోటో ప్రేమ్ ను అందజేశారు. కేటీఆర్ రాక సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసిన చిర్రా రవీందర్ యాదవ్, అనంతరం మాట్లాడుతూ.. కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ భారాస మాత్రమేనని చెప్పారు. సమావేశంలో సైతం కార్యకర్తలే పార్టీకి బలమని కేటీఆర్ చెప్పారని, కారు డ్రైవర్లు కార్యకర్తలు, ఉద్యమకారులేనని స్పష్టం చేశారని గుర్తు చేశారు. పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే వరకు నిరంతరంగా కృషి చేయాలని కోరారు. కేటీఆర్ మార్గదర్శకంలో హైదరాబాద్ వ్యాప్తంగా గులాబీ ప్రభంజనం సృష్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో

### అందోల్ నియోజకవర్గ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ జూన్ 24** అందోల్ నియోజకవర్గం సంగుపేట చౌరస్తాలోని లక్ష్మీదేవి గార్డెన్ లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో అందోల్ నియోజకవర్గ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లోసం అవగాహన, శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ , AICC సెక్రటరీ సచిన్ సావంత్ , రాష్ట్ర PCC అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ , నారాయణ్‌ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి , MLA డా. సంజీవ రెడ్డి , ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి , టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి , DCC ప్రిసిడెంట్ TGIIC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం..పాల్గొన్న మోకిల సీఐ శ్రీనివాస్ రెడ్డి..

**శంకర్ వల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మోకిలా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాస్ రెడ్డి మాదక ద్రవ్యాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు మాతక ద్రవ్యాల దుష్ప్రభావాలకు లోను కావద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలని చెప్పారు. సైబర్ నేరాల నుండి ఎలా జాగ్రత్తపడాలో వివరించి అవగాహన కల్పించారు. విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీతపస్వి రామ్‌రావు మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠకు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డికి ఆహ్వానం..



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :–** హవేలీఘనపూర్ మండలంలోని ఔరంగాబాద్ తండాలో జూలై 1న నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ తపస్వి రామ్‌రావు మహారాజ్ గారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి మహోత్సవానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హవేలీఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మంగ్యా నాయక్, నాయకులు రామచంద్రారెడ్డి, రంజా, సూర్య నాయక్, రమేష్, శ్రీను నాయక్, రంజిత్ నాయక్, తరుణ్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి కంఠరెడ్డి. తిరుపతిరెడ్డికి ఆహ్వానం



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :–** శంకరంపేట మండలంలోని కామారం తండాలో ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డిని గ్రామస్తులు ఆహ్వానించారు. మంగళవారం కామారం మాజీ సర్పంచ్ పూలపల్లి. యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో కామారం తండా గ్రామస్తులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినోద్ నాయక్, సత్యనారాయణ గౌడ్ రాములు నాయక్, కిషన్ నాయక్, మున్యా నాయక్,పరశురాం నాయక్, మోహన్ నాయక్, రవీందర్ నాయక్, సురేందర్ నాయక్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ముగింపు దశలో ధాన్యం కొనుగోళ్లు

### రైతుల ఖాతాల్లో రూ.928.85 కోట్లు జమ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్,టౌన్:–** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగింపు దశకు చేరుకుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఇప్పటివరకు 95,313 మంది రైతుల నుంచి 4.21 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి 90,221 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.928.85 కోట్లను నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 531 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని పేర్కొన్నారు.

## ఈ ఆదివారం నుండి జరిగే పల్స్ పోలియో కార్యక్రమాలను విజయవంతం చేయాలి..శంకర్ పల్లి ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్..



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** ఈనెల 28, 29, 30 తేదీలలో శంకర్ పల్లి మండలంలోని గ్రామాలలో, మున్సిపల్ ప్రాంతాలలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్యశాల సిబ్బంది విజయవంతం చేయాలని ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్స్ లకు, మండల స్థాయి సమావేశం ఎంపీడీవో ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 28 తేదీన 36 బూతులలో పోలియో చుక్కలు పోలియో చుక్కలు0–5 సంవత్సరముల చిన్నారులకు వేయడం జరుగుతుందని తెలిపారు. మిగిలిపోయిన వారికి 29, 30 తేదీలలో ఇంటింటికి వెళ్లి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ రేవతి రెడ్డి, ఎంపిఓ గిరిరాజు, ఏపీవో నాగభూషణం, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు

### విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:–** నాణ్యమైన విత్తనాలే అధిక దిగుబడులకు పునాది అని, ప్రభుత్వం నిర్వహిస్తున్న విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు.మంగళవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను కలెక్టర్ ప్రారంభించి, వివిధ రకాల విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన అన్ని రకాల ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకు అందించేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. రైతు వేదికలలో నిర్వహిస్తున్న విత్తన మేళాల్లో సన్న వడ్లు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అనధికార విక్రయ కేంద్రాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయకుండా, ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలు, ధ్రువీకరించిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలు సేకరించాలని రైతులకు సూచించారు. విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు, ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని పేర్కొన్నారు.వర్షాభావ పరిస్థితుల్లో యూరియాను అధిక మోతాదులో వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని, శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువులు వినియోగించాలని రైతులకు సూచించారు. ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సీజన్‌లో జిల్లాలో సుమారు 4.18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే దాదాపు లక్ష మెట్రిక్ టన్నుల మేర అధిక ధాన్యం కొనుగోలు జరిగిందన్నారు. రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.వాతావరణ మార్పులు, అస్థిర వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే, వర్షాభావాన్ని తట్టుకునే వంగడాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు ఆర్థికంగా మరింత స్థిరత్వాన్ని పొందగలరని పేర్కొన్నారు.వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు పద్ధతులు, పంటల యాజమాన్యం, ఎరువుల వినియోగం, పురుగుమందుల నిర్వహణ వంటి అంశాలపై రైతు వేదికలను శిక్షణా కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో బావయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్‌కుమార్, సర్పంచ్ అనూష భాస్కర్ యాదవ్, ఏఎంసీ చైర్‌పర్సన్ కీర్తన విటల్‌రెడ్డి, ఏడీఏ టెక్నికల్ వినయ్, ఏడీఏ నర్సాపూర్ సంధ్య, మండల వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## నమ్మకానికి టోకరా.. 12 గంటల్లోనే చోరీ ఛేదన

**సహోద్యోగి ఇంట్లో 40 తులాల బంగారం చోరీ చేసిన నిందితుడి అరెస్టు**

**బాధితురాలి బ్యాగ్‌లోని తాళాలు అపహరించి పక్కా ప్రణాళికతో దొంగతనం**

**సాంకేతిక ఆధారాలతో గంటల్లోనే కేసు ఛేదించిన దుండిగల్ పోలీసులు**

**స్వాధీనం చేసుకున్న 40 తులాల బంగారు ఆభరణాలు.. పోలీసు బృందానికి డీసీపీ కోటి రెడ్డి అభినందనలు**





**పేట్ బషీరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** సహోద్యోగిగా పరిచయం పెంచుకుని, ఆమె నమ్మకాన్ని ఆసరాగా చేసుకున్న వ్యక్తి చివరకు అదే నమ్మకానికి ద్రోహం చేశాడు. ఈ ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇంట్లో భారీ మొత్తంలో బంగారం ఉందన్న సమాచారాన్ని ముందుగానే తెలుసుకుని పక్కా ప్రణాళికతో చోరీకి పాల్పడిన నిందితుడిని దుండిగల్ పోలీసులు కేవలం 12 గంటల్లోనే అరెస్టు చేసి, అపహరించిన 40 తులాల బంగారు ఆభరణాలను పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను కుత్బుల్లాపూర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) ఎన్. కోటి రెడ్డి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసే వివరాలు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్‌కు చెందిన లక్ష్మీనారాయణ (36) గడ్డపోతారం ప్రాంతంలోని ఓ ఫార్మా సంస్థలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అదే సంస్థలో పనిచేస్తున్న మహిళతో అతనికి సన్నిహిత పరిచయం ఏర్పడింది. ఆమె తన వద్ద ఉన్న బంగారు ఆభరణాలను బౌరంపేట్‌లోని త్రిపుర ల్యాండ్‌మార్క్‌–-2లోని నివాసంలో భద్రపరిచిన విషయాన్ని తరచూ ప్రస్తావించేది. ఈ సమాచారాన్ని అవకాశంగా మలుచుకున్న నిందితుడు ముందుగానే చోరీకి ప్రణాళిక రూపొందించాడు. ఈ నెల 22న మధ్యాహ్న సమయంలో బాధితురాలి హ్యాండ్‌బ్యాగ్‌లో ఉన్న ఇంటి తాళాలను గమనించి రహస్యంగా తీసుకున్నాడు. అనంతరం ద్విచక్ర వాహనంపై ఆమె ఇంటికి వెళ్లి, హెల్మెట్ ధరించి ఎవరికి అనుమానం రాకుండా ఇంట్లోకి ప్రవేశించాడు. ఇంట్లోని అల్మారాలో భద్రపరిచిన 40 తులాల బంగారు ఆభరణాలను అపహరించిన అనంతరం తిరిగి కార్యాలయానికి చేరుకున్నాడు. తనపై అనుమానం రాకుండా ఇంటి తాళాలను మళ్లీ బాధితురాలి హ్యాండ్‌బ్యాగ్‌లో ఉంచి సాధారణంగా వ్యవహరించాడు. సాయంత్రం ఇంటికి చేరుకున్న బాధితురాలు బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో దుండిగల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ దృశ్యాలు, నిందితుడి కదలికలు తదితర అంశాలను విశ్లేషించి వేగంగా దర్యాప్తు చేపట్టారు. కేవలం 12 గంటల్లోనే కేసును ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అతడి వద్ద నుంచి 40 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు వెల్లడించారు.మేడ్చల్ డివిజన్ అదనపు పోలీసు కమిషనర్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో, పటాన్‌చెరు ఏసీపీ సతీష్ మార్గదర్శకత్వంలో, దుండిగల్ ఇన్‌స్పెక్టర్ ఎం. బాలరెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ దాలి నాయుడు, ఎస్ఐ శంకర్‌తో పాటు ప్రత్యేక పోలీసు బృందం ఈ కేసును విజయవంతంగా చేదించిందని తెలిపారు.త్వరితగతిన కేసును ఛేదించి, చోరీ సొత్తును పూర్తిగా స్వాధీనం చేసుకున్న పోలీసు బృందాన్ని డీసీపీ ఎన్. కోటి రెడ్డి అభినందించి ప్రశంసించారు.

## ఈస్ట్ మారేడ్‌పల్లి ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఇనిస్టిట్యూట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవ తెలంగాణాడైలీ న్యూస్ కంటోన్మెంట్ /.** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం ఈస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఇనిస్టిట్యూట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులు, ల్యాబ్‌లను పరిశీలించి అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు.కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, ఇతర అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారు. కళాశాలకు ఒక బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని, ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని,అంతర్గత రహదారులు వేయాలని, కళాశాల సుందరీకరణకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని, ఎన్ని నిధులైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, ఆ స్ఫూర్తితో ఈ కళాశాలకు కావాల్సిన మౌలిక వసతులన్నీ ప్రాధాన్యత క్రమంలో కల్పిస్తానని సిబ్బందికి, విద్యార్థులకు హామీ ఇచ్చారు. మన పిల్లలకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించి, వారిని రేపటి అద్భుతమైన ఇంజనీర్లుగా తీర్చిదిద్దాలని, మీ కృషికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు.విద్యార్థులు కష్టపడి చదవాలని, మీ వెనుక తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని, మీ భవిష్యత్తును బంగారుమయం చేయడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

